**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది:05.04.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. శాసన సభ ఎన్నికల జరగనున్న నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది.
2. శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఇంతవరకు చేపట్టిన తనిఖీలలో 650 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే నగదు, మద్యం, కానుకలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల కమీషన్ ప్రకటించింది.
3. Delivery Authentication Code ఆధారిత వంట గ్యాస్ సరఫరా వల్ల లొసుగులు లేకుండా వినియోగదారులకు వంట గ్యాస్ అందుతోందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
4. ఐపిఎల్ క్రికెట్ లో బెంగళూరు లో కొద్దిసేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్ లో Royal Challengers - Bengaluru Chennai Super Kingస్ తో తలపడుతుంది.

.....................................................

నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారా స్థాయికి చేరుకుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అగ్రనేతలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్‌లో భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని మోదీ అన్నారు. రాష్ట్రంలో బిజెపికి పెరుగుతున్న

మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టిఎమ్‌సి) సిండికేట్ భయపడుతోందని ఆయన విమర్శించారు. కూచ్ బెహార్‌లోని ఈ భారీ జనసమూహమే పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ కాలం చెల్లిందని నిరూపిస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని ఆయన ఆరోపించారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఆమె భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బహిరంగ సభ నిర్వహించారు. సీనియర్ తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ బెనర్జీ పుర్బా బర్ధమాన్ జిల్లాలోని రైనాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్, లెఫ్ట్  ఇతర రాజకీయ పార్టీలు కూడా రాష్ట్రవ్యాప్తంగా చిన్న చిన్న బహిరంగ సభల ద్వారా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి.

........NSD

**KERALAM-CAMPAIGINING:**

కేరళలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హై-వోల్టేజ్ దశకు చేరుకుంది, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అగ్రనేతలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. సీనియర్ బీజేపీ నాయకుడు అమిత్ షా ఎర్నాకులం జిల్లాలోని కున్నతునాడ్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికి అని షా అన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల నుంచి రాష్ట్రంలో ఎన్‌డీఏ ఓట్ల శాతం పెరిగిందని, రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. అందరికీ న్యాయం, ఎవరికీ బుజ్జగింపులు లేవు అనేదే దేశవ్యాప్తంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ వైఖరి అని షా స్పష్టం చేశారు. అంతకుముందు రోజు, కోజికోడ్ జిల్లాలోని బేపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అమిత్ షా భారీ రోడ్‌షో నిర్వహించారు, ఇక్కడ సీనియర్ బీజేపీ నాయకుడికి స్వాగతం పలికేందుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. పార్టీ జెండాలను పట్టుకుని వందలాది మంది బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు దారికి ఇరువైపులా బారులు తీరగా, మాతోట్టం బిజిత్

జంక్షన్ నుండి నడువట్టం వరకు ఆయన రోడ్‌షో నిర్వహించారు. కేరళలో గురువారం నాడు ఒకే దశలో పోలింగ్ జరగనుంది.

.......NSD

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు  వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఉప ఎన్నికలకు ముందు నగదు, మద్యం, మాదకద్రవ్యాలు ఇతర కానుకల రూపంలో సీజ్ చేసిన మొత్తం విలువ 650 కోట్ల రూపాయలు దాటిందని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఓటర్లను ప్రభావితం చేసే ఉద్దేశంతో ఉన్న నగదు, మద్యం, మత్తుపదార్థాలు, విలువైన లోహాలు  ఇతర ఉచిత వస్తువులు ఈ స్వాధీనాల్లో ఉన్నాయి. రాష్ట్రాల వారీగా డేటాను పరిశీలిస్తే పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 319 కోట్ల రూపాయల విలువైన సొత్తు పట్టుబడిందని ఎన్నికల కమీషన్ తెలియచేసింది. ఆ తర్వాత తమిళనాడులో 170 కోట్లు, అస్సాంలో 97 కోట్లు, కేరళలో 58 కోట్లు  పుదుచ్చేరిలో 7 కోట్ల రూపాయల విలువైన వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

.......NSD

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ఎల్‌పీజీ (LPG) లభ్యత ఉండేలా చూసేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్ కోసం డిజిటల్ విధానాలను ఉపయోగించాలని అవసరమైతే తప్ప డిస్ట్రిబ్యూటర్ల వద్దకు వెళ్లవద్దని పౌరులకు సూచించింది. Delivery Authentication Code ఆధారిత వంట గ్యాస్ సరఫరా వల్ల లొసుగులు లేకుండా వినియోగదారులకు వంట గ్యాస్ అందుతోందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

.......NSD

**EVE JITENDRA SINGH-SADHANA SAPTAH:**

సామర్థ్య పెంపు అనేది నిబంధనల ఆధారిత పనితీరు (rule-based functioning) నుండి పాత్ర ఆధారిత విధానం (role-based approach) వైపు సాగాలని, తద్వారా అధికారులు వివిధ రంగాలకు త్వరగా అలవాటు పడతారని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు  పెన్షన్ల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ప్రస్తుతం జరుగుతున్న 'సాధన సప్తాహ్' ప్రత్యేక

సమావేశంలో ప్రసంగించిన డాక్టర్ సింగ్, 'వికసిత్ భారత్ 2047' దార్శనికతను సాధించడంలో భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోగల సివిల్ సర్వీసెస్‌ను బలోపేతం చేయడంలో సామర్థ్య పెంపు కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అధికారులలో పార్లమెంటరీ ప్రశ్నలకు సమాధానమిచ్చే విధానపరమైన అవగాహనను పెంచడానికి ఒక ప్రత్యేక కోర్సును రూపొందించాలని ఆయన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌కు సూచించారు. కెరీర్ ప్రారంభంలో ఉన్న సివిల్ సర్వెంట్లు  అసిస్టెంట్ సెక్రటరీలకు పాలనా వ్యవస్థలపై అవగాహన కల్పించేందుకు స్వల్పకాలిక ఓరియంటేషన్ మాడ్యూళ్లను రూపొందించాలని డాక్టర్ సింగ్ పిలుపునిచ్చారు.

…….NSD

దేశంలోని ప్రధాన ఓడరేవులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో 915 మిలియన్ టన్నుల సరుకు రవాణా (కార్గో)ను నమోదు చేసి, 7 శాతానికి పైగా వృద్ధిరేటుతో వార్షిక లక్ష్యాన్ని అధిగమించాయి. ఈ ఘనత ఓడరేవుల రంగం సాధించిన బలమైన పునరుద్ధరణకు, మెరుగైన సామర్థ్యానికి  నిరంతర వృద్ధి పథానికి నిదర్శనమని ఓడరేవులు, నౌకాయానం  జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని ప్రధాన ఓడరేవులు సాధించిన ఈ రికార్డు స్థాయి సరుకు రవాణా, భారతదేశ సముద్రయాన రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వానికి ఉన్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ పేర్కొన్నారు.

……..NSD

**WEST ASIA-UPDATE:** పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చింది, గల్ఫ్ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. బహ్రెయిన్‌లో, ఇరాన్ డ్రోన్లు ఈరోజు 'గల్ఫ్ పెట్రోకెమికల్ ఇండస్ట్రీస్ కంపెనీ'పై దాడి చేయడంతో పలు భాగాలలో మంటలు చెలరేగాయి. ఇరాన్‌లోని అతిపెద్ద పెట్రోకెమికల్ కాంప్లెక్స్ అయిన 'మహ్‌షహర్'పై ఇటీవల అమెరికా  ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతిచర్యగా ఈ దాడులు జరిగాయి. బహ్రెయిన్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు. కువైట్‌లో,

విద్యుత్,  నీటి శుద్ధి ప్లాంట్లపై ఇరాన్ డ్రోన్ దాడుల కారణంగా రెండు విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు నిలిచిపోయాయి. విద్యుత్, నీటి సరఫరాను పునరుద్ధరించడానికి అత్యవసర బృందాలను రంగంలోకి దించినట్లు కువైట్ విద్యుత్, నీరు  పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ తెలిపింది. మరో డ్రోన్ దాడి కారణంగా 'షువైఖ్ ఆయిల్ సెక్టార్ కాంప్లెక్స్'లో అగ్నిప్రమాదం సంభవించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)పై కూడా ఇరాన్ దాడులు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు, గత 24 గంటల్లో ఇజ్రాయెల్ వైమానిక దళం ఇరాన్‌లోని 120కి పైగా లక్ష్యాలపై దాడులు చేసింది. ఫిబ్రవరి 28న ఈ వివాదం ప్రారంభమైనప్పటి నుండి దక్షిణ లెబనాన్‌లో సుమారు 90 మంది మరణించారని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. వీంలో గత 24 గంటల్లో మరణించిన ఇద్దరు హిజ్బుల్లా మిలిటెంట్లు కూడా ఉన్నారు.

.......NSD

**<><><>**

ఐపీఎల్ క్రికెట్‌లో, హైదరాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ కు 157 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్నో సూపర్ జెయింట్స్, కడపటి  సమాచారం అందేసరికి 8 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 67 పరుగులు చేసింది. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఇంకొద్దిసేపట్లో ప్రారంభం కానున్న మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.

.......NSD

The campaigning for assembly polls in Four States and One Union Teritory have entered a high-voltage phase, with top leaders crisscrossing the state to woo voters. Senior BJP leader and Prime Minister Narendra Modi addressed a massive public meeting at Cooch Behar in West Bengal today. Mr Modi said people of West Bengal want a change. He claimed Trinamool Congress (TMC) syndicate is afraid of the rising support for BJP in the state. The Prime Minister said, massive crowd in Cooch Behar proves that TMC's time is up in West Bengal. He alleged that women are not safe under Mamata Banerjee government. **(S/B-PM)** Trinamool Congress Chief and state Chief Minister

Mamata Banerjee is addressing rallies in different parts of West Bengal in support of party candidates. She held a public meeting in Bhawanipur assembly constituency. Senior Trinamool Congress leader Abhishek Banerjee held an election rally at Raina in Purba Bardhaman district. Congress and Left and other political parties are intensifying their campaigns through small public meetings across the state.

**<><><>**

**KERALAM-CAMPAIGINING:** In Keralam, the campaigning for assembly polls has entered a high-voltage phase, with top leaders crisscrossing the state to woo voters. Senior BJP leader Amit Shah addressed a public meeting in Kunnathunad constituency in the Ernakulam district. Mr Shah said the upcoming Keralam assembly polls are not merely for changing the government, but to improve the state's future. He noted that NDA's vote share in the state increased since 2014 Lok Sabha polls and its time for a government of the BJP-led front in the state. Mr Shah further said that justice for all and appeasement of none is the stand of the BJP-led NDA across the country. Earlier in the day, Mr Shah held a huge roadshow in Beypore assembly constituency in Kozhikode district where thousands of people turned up to greet the senior BJP leader. He held the roadshow from Mathottam Bijith Junction to Naduvattom as hundreds of BJP workers and supporters lined both sides of the route carrying party flags. Polling in Keralam will be held in a single-phase on Thursday.

**<><><>**

The Election Commission has said that the seizures related to cash, liquor, drugs and other inducements have crossed 650 crore rupees ahead of the upcoming assembly elections and bypolls across multiple states. The seizures include cash, liquor, narcotics, precious metals and other freebies aimed at influencing voters. In a statement, the poll panel said, state-wise data shows that West Bengal recorded the highest total seizures at 319 crore rupees, followed by Tamil Nadu with 170 crore, Assam with 97 crore, Kerala with 58 crore, and Puducherry with 7 crore rupees.

**<><><>**

The Government is making all efforts to ensure the availability of Petrol, Diesel and LPG across the country. It has advised citizens to use digital modes for booking LPG cylinders and avoid visiting distributors unless necessary. Ministry of Petroleum and Natural Gas informed that Delivery Authentication Code based LPG deliveries have increased from 53 percent in

February 2026 to 90 percent yesterday to prevent diversion at the distributor level. The ministry said that yesterday, more than 90 thousand 5Kg FTL cylinders have been sold. The 5 Kg FTL cylinders are available at nearby LPG Distributorships and can be purchased by showing any valid ID proofs and without address proof.

**EVE JITENDRA SINGH-SADHANA SAPTAH:** Minister of State for Personnel, Public Grievances and Pensions Jitendra Singh today said that capacity building must move beyond rule-based functioning towards a role-based approach, enabling officials to adapt quickly across domains. Addressing a special session on ongoing Sadhana Saptah in New Delhi, Dr Singh said that capacity building plays a crucial role in achieving the vision of Viksit Bharat 2047 and strengthening a future-ready civil service. He suggested Capacity Building Commission to create a focused course on answering Parliamentary Questions to strengthen procedural understanding among officials. Dr Singh also called for designing short-format orientation modules for early-career civil servants and assistant secretaries to familiarise them with governance systems. He added that integration of technology in governance is essential for ensuring transparency, objectivity and effective service delivery. The Minister also highlighted that Mission Karmayogi has completed five years, marking significant progress in reforming civil services through continuous learning and competency-driven training. During the event, Dr Singh launched several key initiatives, including the programme on Administrative Capacity Building for Scientists and Academicians, revamped UNNATI portal and the roadmap for national rollout of the Karmayogi Kartavya Karyakram. A Memorandum of Understanding was also exchanged between the Capacity Building Commission and the Research and Information System for Developing Countries aimed at fostering global knowledge partnerships in capacity building. Sadhana Saptah, being observed from 2nd to 8th of this month under Mission Karmayogi, is a week-long learning initiative aimed at promoting continuous skill development and adoption of emerging technologies among civil servants. The programme seeks to create a future-ready, efficient and citizen-centric governance system through enhanced capacity building.

<><><>

Major ports in the country recorded 915 million tonnes Cargo in Financial

Year 2025-26, surpassing the annual target with over 7 percent growth. In a statement, the Ministry of Ports, Shipping and Waterways said, the achievement reaffirms the sector’s strong recovery, enhanced efficiency, and sustained growth trajectory. Union Minister for Ports, Shipping and Waterways, Sarbananda Sonowal said, the record cargo handling of country's major Ports is a testament to the government’s unwavering commitment to strengthening India’s maritime sector.

**WEST ASIA-UPDATE:** The West Asia conflict has intensified, with Iranian drone strikes targeting key infrastructure across the Gulf region. In Bahrain, Iranian drones struck the Gulf Petrochemical Industries Company today, triggering fires in several operational units. The attack follows recent strikes by the United States and Israel on Iran’s largest petrochemical complex in Mahshahr. Local reports said the fire in Bahrain has been brought under control, with no casualties reported. Authorities are assessing the damage. In Kuwait, two power generation units were shut down after Iranian drone attacks on power and water desalination plants. According to Kuwait's Ministry of Electricity, Water and Renewable Energy, emergency teams have been deployed to maintain electricity and water supply. A separate drone strike also caused a fire at the Shuwaikh Oil Sector Complex. Iran has also reportedly carried out attacks in the United Arab Emirates. Meanwhile, the Israeli Air Force has struck over 120 targets in Iran in the past 24 hours. The Israeli military also claimed that around 90 people have been killed in southern Lebanon since the conflict began on 28th of Februar, including two Hezbollah militants killed in the last 24 hours.

**<><><>**

In IPL Cricket, Sunrisers Hyderabad have set a target of 157 runs for Lucknow Super Giants in Hyderabad. In reply, Lucknow Super Giants were 67 for one in 8 overs, when reports last came in. Earlier, put into bat, Sunrisers Hyderabad posted 156 runs for the loss of nine wickets in their allotted 20 overs. Heinrich Klaasen was the top scorer with 62 runs off 41 balls, while Nitish Kumar Reddy contributed 56 runs. For Lucknow, Mohammed Shami, Avesh Khan and Prince Yadav picked up two wickets each. In the another match, Royal Challengers Bengaluru will face Chennai Super King at M.Chinnaswamy Stadium in Bengaluru this evening. The match is scheduled to begin at 7:30 PM.